క్లుప్తంగా

చెత్తబండి నడిపిన ఎంపీపీ



చెత్త సేకరిస్తున్న ఎంపీపీ జైవంత్‌రావు

ఉట్నూర్‌రూరల్: గ్రామపంచాయతీ కార్మికులు తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ మూడు రోజులుగా సమ్మె బాట పట్టడంతో.. పట్టణ కేంద్రంతో పాటు గ్రామాల్లో చెత్త ఎక్కడికక్కడ పేరుకుపోయింది. శనివారం ఉట్నూర్ ఎంపీపీ జైవంత్‌రావు నేరుగా ట్రాక్టర్ ఎక్కి చెత్తబండి వచ్చిందమ్మా.. చెత్త బండి అంటూ మండలంలోని చింతగూడ, శంబుగూడ, ఘన్‌పూర్, కల్లూరిగూడ గ్రామాల్లో చెత్త ట్రాక్టర్ నడిపిస్తూ.. ఇంటింటికీ తిరుగుతూ చెత్తను సేకరించారు.

పోడు పట్టాలు అందించాలి

తాంసి: భీంపూర్ మండలంలోని అర్లి(టి) పంచాయతీ పరిధిలోని మందపల్లి గ్రామంలో అర్హులందరికీ పోడు పట్టాలు అందేలా చూడాలని భీంపూర్ జెడ్పీటీసీ కుమ్ర సుధాకర్ ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పేయిని కోరారు. శనివారం గిరిజన మహిళలతో కలిసి ఐటీడీఏ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. 65 మంది రైతుల భూములు సర్వే చేయగా.. కేవలం 35 మందికి మాత్రమే పట్టాలు అందించారని వివరించారు. మహిళా రైతులు జంగుబాయి, సునీత, లత, మహిళలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

తాంసి: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు నీలాదేవి అన్నారు. శనివారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మరోసారి రాష్ట్రంలో బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చేలా నాయకులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బోథ్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, నాయకులు నాగారెడ్డి, బొడ్డు శ్రీనివాస్, పెందూర్ లక్ష్మణ్, నవీన్, సంతోష్ పాల్గొన్నారు.

రేపు విగ్రహావిష్కరణ

ఆదిలాబాద్‌రూరల్: కుమరం భీం విగ్రహావిష్కరణ సోమవారం జిల్లా కేంద్రంలోని కుమరం భీం చౌక్‌లో సాయంత్రం నిర్వహించనున్నట్లు ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) జిల్లా అధ్యక్షుడు గోడం గణేశ్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఉత్సవ కమిటీ నాయకులు కుమ్ర రాజు, కుమ్ర శ్యాంరావ్, కుర్సెంగే తానాజీ, కుమ్ర శ్రీనివాస్, కుమ్ర రాజు పటేల్, కనక తుకారాం, దుర్వ జగదీరావ్, కుమ్ర ఈశ్రూ, కుడ్మేత ప్రకాష్, పెందూర్ తుకారాం, తొడసం ప్రకాష్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

నార్నూర్: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని హరిభక్త పారాయణం శ్రీనారాయణ మహరాజ్, జ్వాలాముఖి సంస్థ పీఠాధిపతి శ్రీరామసింగ్ మహరాజ్, సురేశ్ మహరాజ్ అన్నారు. శనివారం మండలంలోని మాన్కాపూర్ జిన్నింగ్ మిల్లులో శ్రీగజానంద్ మహరాజ్ విగ్రహ ప్రతిష్ఠ, ఆలయ ప్రారంభోత్సవ పూజ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ రాథోడ్, రితేశ్ రాథోడ్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డినాయక్ పాల్గొన్నారు.

వ్యాస మహర్షి స్ఫూర్తిగా ముందుకెళ్లాలి

ఆదిలాబాద్‌టౌన్: వ్యాస మహర్షి స్ఫూర్తిగా ముందుకు వెళ్లాలని ఆర్‌ఎస్‌ఎస్ తెలంగాణ ప్రాంత సహాసేవ ప్రముఖ్ బలవత్రి గణేశ్ అన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని మాధవ భవనంలో గురుపూజోత్సవం నిర్వహించారు. గురువులను శాలువాతో సత్కరించి, జ్ఞాపికలు, ప్రశంసపత్రాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. సనాతన కాలం నుంచే గురువులను పూజించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. కార్యక్రమంలో తపస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సునీల్ చౌహాన్, వలభోజు గోపికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఎదులాపురం: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర సభ్యులు కుంటాల రాములు డిమాండ్ చేశారు. శనివారం ఏఐటీయూసీ అనుబంధ మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి ఆర్టీసీ బస్టాండ్ ఎదుట రాస్తారోకో నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని, కోడిగుడ్డు, వంట గ్యాస్ ధరలను పెంచాలని, కనీస వేతనం అందించాలన్నారు. ఈనెల 13న చలో హైదరాబాద్ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు వినోద, సుజాత, రాంబాయి, పుష్ప, నాగమణి, కవిత పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి

- నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



ఉట్నూర్‌రూరల్: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నేరడిగొండ: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆడె వసంత్‌రావు, ఎండీ సద్దాం, ఏలేటి రాజశేఖర్ రెడ్డి, షేక్ వకీల్, పీఏసీఎస్ డైరెక్టర్ నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జైనథ్: ఆదివాసీ గ్రామాలైన జామ్ని, దత్తగూడ గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌టీపీ గిరిజన సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ మెస్రం శంకర్ ఆధ్వర్యంలో ఆదివాసీలు వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. నాయకులు రాము, మేంగేరావ్, జైతు, సుశీల, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇచ్చోడ: దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నతమైన వ్యక్తి అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహిముద్‌ఖాన్ అన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కల్లెం నారాయణరెడ్డి, ఎంపీటీసీ జాహెద్, కిషన్ చౌహన్, కొత్తురి లక్ష్మణ్, ముస్తాఫా, బత్తుల లక్ష్మణ్, చౌలే ప్రభాకర్ పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిన మహనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ భొజ్జు పటేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు అబ్దుల్ ఖయ్యుం ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బిరుదుల లాజర్, దేవానందం, జైవంత్‌రావు, షేక సలీం, దూట రాజేశ్వర్, ఇమ్రాన్, సయ్యద్‌నిసాద్, అర్షద్, బచ్చల రవి, రాహుల భీమన్న, మారుతి పాల్గొన్నారు.

- మండలంలోని హస్నాపూర్‌లో కాంగ్రెస్ నాయకులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జావిద్, పృధ్వీరాజ్, ఉప సర్పంచ్ నెదునూరి అశోక్, దేవరావు, కైస్, సతీశ్ పాల్గొన్నారు.



నేరడిగొండ: జయంతి వేడుకలో నాయకులు



ఇంద్రవెల్లి: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఇంద్రవెల్లి: దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతిని శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయాలను కొనసాగించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముఖడే ఉత్తం, సోమసే వెంకట్‌రావ్, జితేందర్, లక్కేరావ్ పాల్గొన్నారు.

బేల: మండల కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అల్లూరి సంజీవ్ రెడ్డి, ఫైజుల్లాఖాన్, నాక్లే రాందాస్ పాల్గొన్నారు.



ఇచ్చోడలో..

అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయం



పోడు పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్

సిరికొండ: అన్నివర్గాల సంక్షేమమే బీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో గిరిజనులకు ప్రభుత్వం మంజూరు చేసిన పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. లబ్ధిదారులకు పోడు పట్టాలు పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్రంలోని అన్నివర్గాల వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో సీఎం కేసీఆర్ నడిపిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సురేశ్, బీఆర్‌ఎస్ నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

ఉట్నూర్‌రూరల్: మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే రేఖానాయక్ సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శనివారం మండల కేంద్రంలో పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం సహాయనిధి ద్వారా పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జైవంత్‌రావు, వైస్ ఎంపీపీ బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు



నియామకపత్రం అందజేస్తున్న శివరాథోడ్

ఆదిలాబాద్ టౌన్: పార్టీలో కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా ఇన్‌చార్జి శివ రాథోడ్ అన్నారు. యువజన కాంగ్రెస్ జిల్లా, మండల, అసెంబ్లీ కమిటీల్లో పలువురు యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు పదవులు కల్పించి వారికి శనివారం నియామకపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సాయిచరణ్ గౌడ్, అసెంబ్లీ అధ్యక్షుడు ఆర్బాత్‌ఖాన్, రూపేష్‌రెడ్డి, వినయ్‌రెడ్డి, పోతారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

నేరడిగొండ: దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఏఐసీసీ సభ్యుడు నరేశ్‌జాదవ్ అన్నారు. గడప గడపకూ కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంతోపాటు రోల్‌మామడ, గుత్పాల, కిష్టాపూర్, యాపల్‌గూడ గ్రామాల్లో పర్యటించారు. డిక్లరేషన్‌లో పొందుపరిచిన హామీలను ప్రజలకు వివరించారు. బోథ్ నియోజకవర్గ నాయకులు కుమ్రం కోటేశ్, జాదవ్ వసంత్‌రావు, మల్యాల కరుణాకర్, ఆసిఫ్ ఖాన్, ఆత్రం గంగారాం, చౌహాన్ రవీందర్, ఉత్తమ్, ప్రకాశ్, సలీమ్, శ్రీధర్, దత్త, గజానంద్ పాల్గొన్నారు.

'రాక్షస పాలన సాగిస్తున్న ఎమ్మెల్యే రామన్న'

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే జోగు రామన్న రాక్షస పాలన సాగిస్తున్నారని కాంగ్రెస్ నాయకుడు కంది శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. శనివారం పట్టణంలోని టీఎన్జీవోస్ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణంలోని వివిధ కాలనీలకు చెందిన యువకులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌పై నమ్మకంతో యువత భారీగా పార్టీలో చేరుతున్నారని తెలిపారు. భూకబ్జాలకు కేరాఫ్ అడ్రస్‌గా జోగు రామన్న మారారని విమర్శించారు. ఆయన ధనబలం నమ్ముకుంటే తాను జన బలం నమ్ముకున్నానని అన్నారు. అంతకు ముందు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మైనారిటీ సెల్ చైర్మన్ షకీల్, షేక్ నదీం రజా, శంకర్, సంతోశ్, అల్లూరి అశోక్‌రెడ్డి, సంతోశ్‌రెడ్డి పాల్గొన్నారు.

కాశీనాథ్‌కు మెరుగైన వైద్యం అందిస్తాం

- ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న ఆరోగ్యశ్రీ సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..



ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న సిబ్బంది

తాంసి: భీంపూర్ మండలంలోని అర్లి(టి) గ్రామానికి చెందిన కాశీనాథ్ పదిహేను రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్‌తో మంచానికే పరిమితం అయ్యాడు. రిమ్స్‌లో పరిహేను రోజులుగా చికిత్స తీసుకున్న ఎటువంటి పురోగతి లేకపోవడంతో మెరుగైన వైద్యం కోసం ఇతర ఆసుపత్రికి తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. వైద్యం కోసం రూ.2 లక్షల వరకు ఖర్చు అయ్యే అవకాశం ఉండడంతో కుటుంబసభ్యులు దాతలు సాయం చేయాలని వేడుకున్నారు. 'ఆదుకోండి సారూ'.. అనే శీర్షికన శుక్రవారం సాక్షిలో ప్రచురితమైన కథనానికి పలువురు దాతలు స్పందించారు. ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు. కాగా.. శనివారం ఆరోగ్యశ్రీ జిల్లా సిబ్బంది అర్లి(టి) గ్రామంలోని కాశీనాథ్ ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జిల్లా మేనేజర్ సత్యనారాయణ వారం రోజుల్లోగా హైదరాబాదులోని నిమ్స్‌కు తరలించి ఆయుష్మాన్ భారత్ పథకంలో మెరుగైన వైద్యం అందిస్తామని కుటుంబసభ్యులకు హామీ ఇచ్చారు. వారి వెంట ఆరోగ్యమిత్రలు విశ్వనాథ్ దత్తాత్రి, గ్రామ సర్పంచ్ వైభవ్ ఉన్నారు.

వ్యక్తిపై కేసు నమోదు

ఆదిలాబాద్‌రూరల్: పెళ్లి చేసుకునేందుకు అదనంగా కట్నం డిమాండ్ చేసిన వరుడిపై కేసు నమోదు చేసినట్లు మావల ఎస్సై విష్ణువర్ధన్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మావల పోలీస్‌స్టేషన్ పరిధిలోకి ఓ కాలనీకి చెందిన యువతికి నిజామాబాద్ జిల్లా పెర్కిట్‌కి చెందిన యువకుడితో పెళ్లి కుదిరింది. యువతీ కుటుంబీకులు పెళ్లి విషయమై వరుడి కుటుంబసభ్యులను సంప్రదించారు. దీంతో వరుడి కుటుంబసభ్యులు అదనపు కట్నం కోసం డిమాండ్ చేయడంతో యువతి వరుడు, వరుడి తల్లితండ్రిపై ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

'జయప్రదం చేయండి'

కైలాస్‌నగర్: పెన్షనర్స్ సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ ఈనెల 12న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు పెన్షనర్స్ ఆల్ రిటైర్డు పర్సన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శశికాంత్, దయాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ న్యూ ఢిల్లీ సెక్రెటరీ జనరల్ డి.సుధాకర్, ఎమ్మెల్సీ నర్సారెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం, నాగేశ్వర్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

పాఠశాలలో బోనాల పండుగ

కైలాస్‌నగర్: జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లో గల ప్రగతి విద్యాలయంలో శనివారం బోనాల పండుగను నిర్వహించారు. చిన్నారులు వేపకొమ్మలను చేతబూని, పోతరాజుల వేషాధారణ, బోనం నెత్తినెత్తుకుని వేడుకల్లో పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ రూప మాట్లాడుతూ.. పండుగ విశిష్టతను చిన్నారులకు తెలియజేసేలా ఈవేడుకను నిర్వహించినట్లుగా తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వేదవ్యాస్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, జైపాల్, రవీందర్, మెహన్‌లాల్, మీనా, రీజినా పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

జైనథ్: గ్రామాల్లో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జైనథ్ పీహెచ్‌సీ వైద్యురాలు నైనత అన్నారు. శనివారం పీహెచ్‌సీలో ఏఎన్‌లు, ఇతర సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన ఉండాలన్నారు. అన్ని గ్రామాల్లో తప్పనిసరిగా డ్రై డే నిర్వహించాలన్నారు. గుంతల్లో, పాత టైర్లలో నీరు నిల్వ ఉండా కూడా చూడాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు వేణు, సుశీల, సిబ్బంది పాల్గొన్నారు.

వృత్తి శిక్షణతో జీవనోపాధి

ఆదిలాబాద్‌టౌన్: వృత్తి నైపుణ్య శిక్షణతో స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని జిల్లా విద్యాధికారి టి.ప్రణీత తెలిపారు. జనశిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రాంనగర్‌లో నిర్వహిస్తున్న బ్యూటీషన్ సెంటర్‌ను శనివారం ఆమె సందర్శించారు. మహిళలు చదువుతోపాటు వృత్తి శిక్షణ నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ సంతోశ్, ఫీల్డ్ ఆఫీసర్ చందు, టీచర్ సంగీత పాల్గొన్నారు.

విద్యార్థినులు ధైర్యంగా ఉండాలి

ఉట్నూర్‌రూరల్: విద్యార్థినులు ధైర్యంగా ముందుకు వెళ్లాలని షీటీం సభ్యులు కమల్, భాగ్యశ్రీలు అన్నారు. శనివారం ఉట్నూర్ కేబీ ప్రాంగణంలోని గురుకులం జూనియర్ కళాశాలలో అవగాహన కల్పించారు. ఎవరైనా వేధించినా.. ఇబ్బందులకు గురిచేసినా.. వెంటనే 100కు డయల్ చేయాలన్నారు. పోలీస్, న్యాయసహాయం, మహిళా చట్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యుడు

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని యాపల్‌గూడలో శనివారం కత్తి చిన్నమ్మ స్మారకార్థం నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఎంపీపీ గండ్రత్ రమేశ్ ముఖ్యఅతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. దాదాపు 250 మందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగారాం, ఉప సర్పంచ్ ఎనగందుల జయంత్, కొడప నారాయణ, కత్తి శ్రీనివాసబాబు, గౌతమ్, ల్యాబ్ టెక్నీషియన్ గంగాధర్ పాల్గొన్నారు.

అటవీహక్కు పత్రాలు పంపిణీ..

మండలంలోని చిట్యాల్‌బోరి గ్రామంలో శనివారం అటవీహక్కు పత్రాలను ఎంపీపీ గండ్రత్ రమేశ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని 60 మందికి పోడు పట్టాలు అందించడం జరిగిందన్నారు. అనంతరం లబ్ధిదారులు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే జోగు రామన్న ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం చేశారు. సర్పంచ్ కుమ్ర లక్ష్మి వసంత్, వైస్ ఎంపీపీ కుమ్ర జంగు, డీసీసీబీ డైరెక్టర్ మెస్రం పరమేశ్వర్, తానాజీ, మనోహర్, సెవ్వ జగదీష్, కుమ్ర రాజు, దీపక్, మల్లేశ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె



సమ్మెలో పాల్గొన్న పంచాయతీ కార్మికులు



ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

గుడిహత్నూర్: పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు భొజ్జ ఆశన్న డిమాండ్ చేశారు. ఎంపీడీవో కార్యాలయం ఎదుట కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపాడు. మల్టీపర్పస్ విధానాన్ని, జీవో నంబరు 51ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందన్నారు. కార్యక్రమంలో నాయకుడు పవార్ జితేందర్, మెత్కుర్ వెంకటి, అమీన్‌అలీ, లక్ష్మణ్, సొరాజీ, జైవంత్, బాలాజీ, ఉత్తం, భరత్, ఆశన్న పాల్గొన్నారు.

నేరడిగొండ: పంచాయతీ కార్మికుల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రాచకొండ పోశెట్టి డిమాండ్ చేశారు. కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం మూడో రోజుకు చేరింది. మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ఇచ్చోడ: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట పంచాయతీ కార్మికుల సమ్మె కొనసాగుతోంది. శనివారం నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించే వరకు పోరాడుతామన్నారు. చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు కొలిపాక అశోక్, మహ్మద్, యూసుఫ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

గుడిహత్నూర్: పారిశుధ్య కార్మికులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పోరాడుతుందని ఏఐసీసీ సభ్యుడు నరేశ్ జాదవ్ అన్నారు. మండల కేంద్రంలో పర్యటించిన పారిశుధ్య కార్మికులతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం నూతన పంచాయతీ చట్టం ద్వారా కార్మికులకు అన్యాయం చేస్తుందన్నారు. ఉద్యోగ భద్రత, కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మండలాధ్యక్షుడు మల్యాల కరుణాకర్, నాగ్‌నాథ్ అప్పా, ఆరీఫ్‌ఖాన్, షేక్ సలీం, హైమద్‌ఖాన్, కోట్నక గణేశ్ పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని శనివారం మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో దేవేందర్‌గౌడ్, నరేశ్, రాజు, ఊషన్న, రాజన్న, నాందేవ్, దేవ్‌రావ్, భూమన్న, నర్సక్క, లక్ష్మి, ఆశన్న పాల్గొన్నారు.

బోథ్: తమ సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె కొనసాగుతోంది. శనివారం బోథ్ మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద దీక్షలో కూర్చున్నారు. ప్రభుత్వం తమకు పేస్కేల్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఆర్థిక సాయం అందజేత

జైనథ్: ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన మండల కేంద్రానికి చెందిన సతీశ్ కుటుంబ సభ్యులకు ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు ఆర్థిక సాయం అందజేశారు. శనివారం వారి ఇంటికి వెళ్లి మృతుడి కుటుంబీకులను పరామర్శించారు. రూ.41వేల నగదు అందజేసి, అధైర్యపడవద్దని, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

విగ్రహాల వద్ద లైటింగ్ ఏర్పాటు

బోథ్: మండలంలోని పొచ్చెర గ్రామంలోని మహనీయుల విగ్రహాల వద్ద ఎంపీపీ తుల శ్రీనివాస్ హైమాస్ట్ లైటింగ్‌ను ఏర్పాటు చేశారు. చీకటిగా ఉండడంతో స్థానిక యువకులు ఎంపీటీసీ అడ్డూరి రాజమ్మ మహిపాల్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో లైటింగ్ ఏర్పాటు చేయించారు. అంబేద్కర్ యువజన సంఘం నాయకులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆధార్ సేవలు ప్రారంభం

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ ఉప తపాలా కార్యాలయంలంలో ఆధార్ సేవలు ప్రారంభించడం జరిగిందని శాఖ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సుజిత్ కుమార్, సబ్ పోస్ట్‌మాస్టర్ తిరుపతిలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నిరకాల ఆధార్ సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

బోథ్: తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ సాయిచంద్ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా హైదరాబాద్‌లో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డితో కలిసి బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు సాయిచంద్ కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.

- మండలంలోని పొచ్చెర గ్రామంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబసభ్యులను శనివారం పీసీసీ సభ్యులు వన్నెల అశోక్ పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మల్లెపూల సత్యనారాయణ, బూర్గుల మల్లేశ్, నల్ల శ్రీకాంత్ రెడ్డి, కుంట ప్రవీణ్ రెడ్డి, వెంకన్న, ఇమామ్ ఉన్నారు.

ఉట్నూర్‌రూరల్: మండలంలోని ఉమ్రి గ్రామ సర్పంచ్ విఠల్ తండ్రి పవార్ ఫూసింగ్ అనారోగ్యంతో బాధపడుతూ గతకొన్ని రోజుల క్రితం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ బీఆర్‌ఎస్ యువ నాయకులు పూర్ణచందర్ నాయక్ శనివారం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు.

కార్యవర్గం ఎన్నిక

బోథ్: సోనాల గ్రామంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నాయీబ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పి.చిన్నయ్య, ఉపాధ్యక్షుడిగా డి. స్వామి, ప్రధాన కార్యదర్శిగా అనిల్, కోశాధికారిగా నారాయణ, కార్యదర్శిగా భీముడు, సహాయ కార్యదర్శి నిఖిల్, సలహాదారులుగా భూమన్న, సుభాష్, గోవింద్, గంగాధర్, శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

బోథ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అరుణ్‌కుమార్

బోథ్: మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కుచులాపూర్ గ్రామానికి చెందిన సుద్దుల అరుణ్‌కుమార్‌ను నియమించారు. శనివారం యూత్ కాంగ్రెస్ ఆదిలాబాద్ ఇన్‌చార్జి రాథోడ్ శివ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిచరణ్‌గౌడ్‌లకు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో వినయ్‌రెడ్డి, పోతరెడ్డి పాల్గొన్నారు.

ప్రధాని సభకు తరలిన నాయకులు

ఆదిలాబాద్: హన్మకొండలో శనివారం నిర్వహించిన ప్రధాని నరేంద్రమోదీ విజయ సంకల్ప సభకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులతో కలిసి జిల్లాలో పార్టీ బలోపేతంపై చర్చించారు. ఆయన వెంట బీజేపీ నాయకులు ఉష్కం రఘుపతి, నాయకులు ఉన్నారు.


ఘనంగా పెద్ద పండగ

నేరడిగొండ: మండలంలోని వడూర్ గ్రామంలో పెద్ద పండగ కొనసాగుతోంది. శనివారం మూడో రోజు డప్పువాయిద్యాలతో గ్రామస్తులు ఊరేగింపు చేపట్టారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ వేడుక 32 సంవత్సరాల క్రితం నిర్వహించడం జరిగిందని, ఇప్పుడు మళ్లీ నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. పండుగ కార్యక్రమాలు సోమవారం వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.

విరాళం

బజార్‌హత్నూర్: మండలంలోని దేగామ గ్రామ సర్పంచ్ దుర్వ లక్ష్మణ్ ఆదిలాబాద్ ఆర్టీసీ అధికారులకు శనివారం రూ. 10 వేల నగదును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. దేగామ రూట్‌లో బజార్‌హత్నూర్ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలకు విద్యార్థులను బస్ పాసుల ద్వారా ఉచితంగా తీసుకెళ్తుండటం, ఇతర ప్రయాణికులు లేక ఆర్టీసీ నష్టపోతుందన్నారు. దీంతో అధికారుల విన్నపం మేరకు నగదు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పోరెడ్డి శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సినిమాలు తెరకెక్కిస్తుండటం గొప్పవిషయం



క్లాప్ కొడుతున్న డీఎస్పీ ఉమేందర్

ఆదిలాబాద్: జిల్లాకు చెందిన కళాకారులు సినిమాలను తెరకెక్కిస్తుండటం గొప్ప విషయమని డీఎస్పీ ఉమేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో దిజతంగి సినిమా చిత్రీకరణ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హీరో దినేశ్, హీరోయిన్ ఈశామనోహరిప్రియలపై క్లాప్ కొట్టి చిత్రీకరణను ప్రారంభించారు. కార్యక్రమంలో దర్శక నిర్మాత నికిలేశ్ తొ గరి, నిర్మాత హరికృష్ణ, డీవోపీ వంశీ, కోడైరెక్టర్ అథిక్, తదితరులు పాల్గొన్నారు.